


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 29 మే 2024 10పేజీలు


# ఒక పక్క ఎండలు దంచుడు
# మరో పక్క వర్షం హెచ్చరికలు





- మెల్లిగా కదులుతున్న నైరుతి
- రోహిణి కార్తె ప్రారంభం
- వర్షం కోసం రైతున్నల ఎదురుచూపు

సూర్య కోనరావుపేట

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో రాబోయే 24 గంటల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ మోస్తరు.. భారీవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చెప్పినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రతి సంవత్సరం జూన్ 20 వరకు నైరుతి మొఖం చూపకపోవడం.. అప్పటివరకు ఎండల తీవ్రత అధికంగా ఉన్న సందర్భంలో ఈ సారి నైరుతి జూన్ 10 వరకు తెలుగు రాష్ట్రాలలో ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు వాతా వరణ శాఖ ప్రకటించింది. వాతావరణ శాఖసూచనల ప్రకారం.. ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా ఏర్పడి గంటకు 17 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతున్నాయని.. రాబోయే 48 గంటల్లో బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం తీవ్ర వాయుగుండం గా మారుతుందని క్రమంగా బలపడి తుఫాన్‌గా మారే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది.

2 లో..

## వేములవాడ దేవస్థానం వసతి గృహ సముదాయంలో
# వెదజల్లుతున్న దుర్వాసన

సూర్య, వేములవాడ

- కాటేజెస్ ముందు ధ్వంసమైన డ్రైనేజీ వ్యవస్థ
- అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు భక్తులు
- అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని భక్తుల విన్నపం

2 లో..







## పచ్చునూరు గ్రామంలో
# రౌడీ షీటర్ దారుణ హత్య

- భూ తగాదాలే కారణం అంటున్న గ్రామస్తులు

2 లో..

సూర్య-మానకొండూర్ :





## పక్కాగా ఓట్లను లెక్కించాలి

- ప్రతిదీ రికార్డు అవుతుంది..
- కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..
- పటిష్టమైన భద్రత కల్పించాలి..
- ఈసీఐ నిబంధనలను పాటించాలి
- ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కౌంటింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో..



# ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం సిగ్గుచేటు

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఎంఎల్ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం సిగ్గుచేటు... అందులో నిన్నటి రోజున మాజీ ఐజి రాధాకిషన్ రావు వారి వాంగ్మూలంలో నా పేరు చెప్పడం చాలా బాధాకరమని మానకొండూర్ శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఫోన్లు ట్యాపింగ్ చేయడం సిగ్గుచేటు అందులో నిన్నటి రోజున మాజీ ఐజి రాధాకిషన్ రావు గారు వారి వాంగ్మూలంలో నా పేరు చెప్పడం చాలా బాధాకరం అని అన్నారు.ఫోన్ల ట్యాపింగ్ ద్వారా ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేస్తాం అని విర్రవిగిన కెసిఆర్ కుటుంబానికి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పారు అని అన్నారు.నా ఫోన్



ట్యాపింగ్ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రినీ, డీజీపిని కలిసి పిర్యాదు చేస్తాను హైకోర్టు లో కూడా రిట్ పిటిషన్ దాఖలు చేస్తానని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ఫోన్ ట్యాపరింగ్ అనేది దుర్మార్గమైన చర్య భారత దేశం లో ఎప్పుడైనా ఇలా జరిగిందా.. కేటీఆర్, హరీష్ రావు నీచ సంస్కృతి కీ శ్రీ కారం చుట్టారు.కవ్వంపల్లి సత్యనారాయణ దళిత్ నాయకుడు, విద్యా వంతుడు.. పవిత్రమైన వృత్తి అయినా డాక్టర్ వృత్తి నుంచి వచ్చినాయినా.. ప్రజలకు సేవ చేయాలనీ రాజకీయలోకి వచ్చారు.. తాను మానకొండూర్ ఎమ్మెల్యేగా రెండు, మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయారు.వారు ఆర్థికంగా ఎంతో నష్టపోయారు.. అలాంటివి వ్యక్తి ఫోన్ టాపరింగ్ చేసి అసెంబ్లీ ఎలక్షన్లు ఎలాగైనా మట్టి కరిపించాలని పన్నాగాం పందరూ..ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండొద్దని అన్నారు.ఈ సమావేశం లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, నాయకులు మడుపు మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మహిళా నేతలు జ్యోతి రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మానగర్‌లో ఘనంగా హనుమాన్ శోభయాత్ర

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామం లో మంగళవారం ఉదయం హనుమాన్ స్వాములందరూ బైక్ ర్యాలీ నిర్వహించా రు.అనంతరం హనుమాన్ దేవాలయంలో పూజారి శ్రీకాంత్ హనుమాన్ కుటుంబ సభ్యులు హనుమాన్ స్వాములతో హనుమంతునికి అభిషేకం చేశారు.సాయంత్రం హనుమాన్ ని గ్రామంలోని వాడ వాడకు తిరుగుతు శోభయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో స్వాములు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీ రామారావు జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీ రామారావు 101 వ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాలకు ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన అనేక పథకాలను తెలుగువాడి కీర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన విధాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రామగిరి అంకూస్, ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, మండల అధ్యక్షులు వర్దేనేని లింగారావు, ప్రతాపరాజు కామని రాజేశం, శివ, కోటేశ్వరరావు, సంజీవ్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు బైక్ దొంగల పట్టివేత

**- 21 బైక్‌లు స్వాధీనం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బైక్ లు చోరీ చేసే ఇద్దరు నిందితులను కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు మంగళవారంనాడు కమాన్ చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో పట్టుకున్నారు.తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన గోనెల శంకర్ (36) , బోయిని చంద్రబాబు (29) లుగా గుర్తించారు. నిందితులిద్దరి నుండి మొత్తం 21 ద్విచక్ర వాహనాలను రికవరీ చేశామని కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ స్టేషన్ల వారీగా కరీంనగర్ వన్ టౌన్ పరిధిలో 15,ఎల్ ఎం డి పరిధిలో - 05,కరీంనగర్ టూ టౌన్ పరిధిలో - 03,గన్నేరువరం పరిధిలో - 01,కొమురవెల్లి పరిధిలో - 01చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను గుర్తించారు.నిందితులిద్దరిపై ఐపీసీ సెక్షన్ 379 ప్రకారం కేసు నమోదు చేశామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె సరిలాల్ తెలిపారు. నిందితులను పట్టుకుని వారి నుండి 21 బైకులు స్వాధీన పరుచుటలో కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఎస్సై స్వామి తో పాటు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల పరిధిలోని గుండ్లపల్లిలో మంగళవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు గుండా పర్శరాం గౌడ్ మాట్లాడుతూ పేదల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే తన ధ్యేయంగా తెలుగు దేశం పార్టీ ని స్థాపించి , తెలుగు ప్రజల కీర్తిని , దేశం నలుమూలల చాటిన మహోన్నత వ్యక్తి, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసిన మహనీయుడు అని , ఆయన సేవలను మరువలేమని కొనియాడారు. ఎన్.రాజయ్య గౌడ్, కె.మల్లయ్య, సిఎచ్ వెంకటేష్, పి.పోచయ్య, డి.మల్లేశం, బి. బాలయ్య, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హనుమాన్ స్వాముల సంకీర్తన

**సూర్య హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో మంగళవారం హనుమాన్ మాలధారణ స్వాములు చేపట్టిన గ్రామ సంకీర్తన భక్తులను ఆకట్టుకుంది. ఉదయం హనుమాన్ మాలధారణ భక్తులు హనుమాన్ దేవాలయం నుంచి గ్రామ పుర వీధుల గుండా రథంలో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి ఊరేగింపు నిర్వహించారు. స్వాములు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ శ్రీరాముడు, ఆంజనేయుని నామస్మరణలతో నృత్యాలు చేస్తూ రథోత్సవాన్ని కొనసాగించగా మహిళలు మంగళహారతులతో దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు రాజ్, సంపత్, మహిపాల్, సందీప్, స్వామి, శ్రీధర్, అంజి, వీరాజంనేయ, బద్రి, రవి, రమేష్, అర్జున్, స్వామి, రమేష్, రిత్విక్, దినేష్, భక్తులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

**- ఫర్టిలైజర్స్,విత్తన డీలర్ల సమావేశంలో ఏవో రంజిత్ రెడ్డి, ఎస్సై బండి రాజేష్**

**సూర్య చిగురుమామిడి**



మండల పరిధిలోని 17 గ్రామాల్లో ఉన్న విత్తన డీలర్ల, ఫర్టిలైజర్స్ షాప్ ల యజమానులకు మండల వ్యవసాయ అధికారి కె.రంజిత్ రెడ్డి, ఎస్సై బండి రాజేష్‌ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక ఎస్సై బండి రాజేష్ పాల్గొని విత్తన డీలర్లకు పలు సూచనలు చేశారు.దీనిలో భాగంగా విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పని సరిగా బిల్(రసీదు) ఇవ్వాలని,గడువు ముగిసిన విత్తనాలు,తగిన గుర్తింపు లేని నకిలీ విత్తనాలు ,లూజు విత్తనాలు అమ్మకూడదని సూచించారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.రైతులు కొనుగోలు చేసే విత్తనాలకు సంబంధించి బిల్లు (రసీదు)తప్పనిసరిగా తీసుకోవాలి. అధికృత (లైసెన్స్) విత్తన డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి అని అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ని విమర్శిస్తే సహించేది లేదు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ ని విమర్శిస్తే ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జమ్మికుంట లో జరిగిన ప్రెస్ మీట్ కు బల్మూరి వెంకట్ కి ఎలాంటి సంబంధం లేకున్నా కొంతమంది నాయకులు బల్మూరి పై ఆరోపణలు చేయడం సరి కాదనీ అన్నారు. 2021 ఉప ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయిన, ఎన్నో గ్రామాలు తిరిగి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఎన్నో కుటుంబాలను పరామర్శించి, హుజురాబాద్ ప్రాంత ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అని అన్నారు. అలాంటి నాయకుని పైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

## భక్తులకు అన్నదానం

**సూర్య, హుజురాబాద్**



ఆంజనేయస్వామి జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా హుజురాబాద్ పట్టణంలో నెల్లి రామచంద్రం ఆధ్వర్యంలో అంజన్న మాల ధారణలకు మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూన్ 1వ తేదీన అంజన్న పెద్ద జయంతి ని పురస్కరించుకొని జమ్మికుంట రోడ్ లో అంజన్న భక్తులతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా ను భక్తులు పఠించారు. విద్యానంద్ సత్యం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం అంజన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్, అశోక్, నూన రమేష్, నెల్లి కవిత, అజయ్ లు పాల్గొన్నారు.

## ప్రజా భవన్‌లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ కార్యాలయంలో శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ను పలు ప్రజా సమస్యలపై కలవడానికి వచ్చిన మండల గ్రామాల నుండి వచ్చిన ప్రజలను ఉదయం నుండి కలుస్తూ అధికారులతో మాట్లాడుతూ సమస్యలు పరిష్కారించారు. ఈ కార్యక్రమం లో ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విత్తనాలు కోనేప్పుడు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి

**సూర్య, చొప్పదండి**



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొలిమికుంట, ఆర్నాకొండ, కట్నాపల్లి ,కొలిమికుంట ,చకుంటా, చిట్యాలపల్లి గ్రామాలలో విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ రైతులు లూజుగ ఉన్న సంచుల తో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు.రైతు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తపనిసరిగా తీసుకోవాలన్నారు.విత్తన ప్యాకెట్ ను,బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రం గా దాచుకోవాలని తెలిపారు. లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతుల కు అవగాహన కలిపించారు. ఈ కార్యాక్రమం లో రైతులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని భక్తాంజనేయ దేవాలయంలో అర్చకులు జనగామ సత్యనారాయణ సమక్షంలో గురుస్వాములు పొన్నం శ్రీనివాస్, బొడిగె వెంకటేశుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి ఫల పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం సీతారాముల ఆంజనేయ స్వామి విగ్రహాలతో పట్టణంలోని పురవీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భిక్షా కార్యక్రమంలో హనుమాన్ స్వామి దీక్షాపరులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో హనుమాన్ స్వామి దీక్షాపరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పుల పై విచారణ జరిపించాలి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్

**సూర్య జగిత్యాల.**

ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని, వాల్యూఎషన్ తప్పులపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. జగిత్యాలలోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందన్నారు. విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారు అని ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారన్నారు. రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని, పేపర్



వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారని ఆరోపించారు. ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్హత లేని వారు పనిచేయడం వారిని వాల్యుయేషన్ కి కళాశాల యాజమాన్యాలు పంపియడం దీనితో వారు ఇష్టానుసారంగా వాల్యువేషన్ చేసి మార్కులు వేశారన్నారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకం అని అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొరలడం విద్యార్థుల విద్య భవిష్యత్తుకి నష్టం చేకూర్చుందన్నారు. సప్లమెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఏదైనా మాత్రం పొడిగించలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని వారు చాలావరకు కట్టలేకుండా పోయారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. వేలాది సంఖ్యలో విద్యార్థులు ప్రశ్నాపత్రల తప్పుడు వాల్యుయేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఇంటర్ బోర్డు ఇప్పటివరకు విద్యార్థులకు ఒక స్పష్టమైన భరోసా ఇవ్వలేదని తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గుల్లకోట గ్రామంలో కనుల విందుగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ పట్నాల లో బాగంగా బోనాల ఉత్సవం ఘనంగా జరిగాయి, ఈ ఉత్సవంలో కుల పెద్దలు ,బంద ంవులు అందరి సమక్షంలో పెద్ద ఎత్తున పాల్గొని బోనాల మహోత్సవాన్ని జరుపుకున్నారు, ఎల్లమ్మ తల్లి అమ్మవారిని పూజించే పండుగ.ఎల్లమ్మ తల్లి బోనాలు , ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత బోనం సమర్పిస్తారు. బోనం దేవికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నం తో పాటు పాలు, పెరుగు, బెల్లం, మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, ,డప్పు వాయి ద్యాల తో దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప



రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గు) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. ఎల్లమ్మ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంక రిస్తారు.ఈ ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం గురించి గౌడ సంఘం అధ్యక్ష ,ఉపాధ్యక్షులు మాట్లాడుతు మా గౌడ సంఘం ఆధ్వర్యంలో అందరం కలిసి ఎల్లమ్మ తల్లి పట్నాల మహో త్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని,అ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు అందరికీ అందాలని , మనసారా కోరుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం ,గౌరవ అధ్యక్షులు గొల్ల పెల్లి శంకరయ్య,ఉపాధ్యక్షులు బిసగొని అంజి, మాజి గౌడ సంఘం అధ్యక్షులు , భూసారపు రవి, బిసగొని సత్యం,తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి,ఎంపిటిసి సభ్యులు గొల్లపెల్లి శ్రీజ మల్లేశం,మాజి ఉప సర్పంచ్ బిసగొని శ్రీనివాస్,మరియు సంఘ నాయకులు పొన్నం నరేష్,అమర గొండ దివాకర్, పొన్నం కిరణ్ ,బట్టు రామ స్వామి,పాకల్ల అశోక్ ,పొన్నం వెంకటేశ్,గొల్లపెల్లి శ్రీనివాస్, మెరుగు రాజేశం, గర్వంధ ఎల్లయ్య,గుండ గంగయ్య, గౌడ సంఘం సభ్యులు,రేణుక ఎల్లమ్మ తల్లి భక్తులు పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్ళకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల**

కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు,కొడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం



జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన తక్లూరి కమలమ్మను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాలలో అద్దెకు ఉంటున్న తల్లిద ంద్రులు జనుగాల హన్మాండ్లు, సత్తమ్మను జగి త్యాల లోనే వివిధ వృత్తులు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు వేధింపులకు గురి చేస్తున్నారని , సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వి.ప్రకాశ్ రావు,పట్టణ ఆద్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్ ,ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కౌన్సి లింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్, ఎం.డి.ఇక్బాల్,పట్టణ అధ్యక్షుడు సతీశ్ రాజ్,సింగం గంగాధర్, విజయలక్ష్మి,కొడుకులు,కోడళు ,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి బోనాలకు బిజెపి నాయకురాలు శ్రావణికి ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గంగపుత్రుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి బోనాల జాతర లో పాల్గొనాల్సిందిగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, డా. భోగ శ్రావణి ప్రవీణ్ లను జగిత్యాల గంగపుత్ర సంఘం నాయకులు ఆహ్వానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో శ్రావణిని కలిసిన సంఘ నాయకులు, పెద్దలు ఈ ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో ఒ బి సి టౌన్ జనరల్ సెక్రెటరీ చిట్యాల రమేష్. FCI డైరెక్టర్ ఆరుముల్ల ఉమేందర్. ఉట్నూరి నరసింహ. గంగపుత్ర సంఘ సొసైటీ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, %ఖీజ×% డైరెక్టర్ పల్లికొండ రాజు, గంగపుత్ర సంఘం కుల పెద్ద కట్లెకుంట శంకర్, మాజీ కౌన్సిలర్ జుంబర్తి శంకర్, చిట్యాల గంగారం, గుమ్ముల రాజేష్, బింగి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ...

**సూర్య మెట్‌పల్లి:-**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు జయంతి టీ టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా బడుగు బలహీనవర్గాల ఉన్నతికి తోడ్పడ్డాడని. పనుల కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే విధంగా ప్రజలను ముందుకు నడిపించారని తెలిపారు. మహమ్మద్, రఫీ ఉద్దీన్,మహాదేవ్,పాతర్ల విజయకుమార్, గజ్జల్లి గణేష్, పాతర్ల విజయ్, కొమురవెల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి

### - కళాశ్రీ అధినేత గుండేటి రాజు

**సూర్య జగిత్యాల**

తెలుగు చిత్ర పరిశ్రమలో విశ్వ విఖ్యాత నటసార్వ భౌముడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కు భారత ప్రభుత్వం భారతరత్న ను ప్రధానం చేయాలి అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కోరారు. స్వర్గీయ ఎన్టీఆర్ 101 జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. తన విశ్వ రూప నటనా కౌశల్యం తో ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మహనీయుడు అని ఏక కాలంలోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి గా కొనసాగిన రాజకీయ దురందరుడుని కొనియాడారు.

## మృతి చెందిన ఎఎస్ఐ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

కోరుట్ల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండె పోటు తో మృతి చెందిన లోకిని రాజేందర్ కుటుంబానికి పోలీసు భద్రతా పథకం ఆర్థిక సాయం అందించారు. మంగళవారం అదనపు ఎస్పీ వినోద్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన 8,00,000/-రూపాయల చెక్కును ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాజేందర్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో %దీ%- సెక్షన్ సూపరిండెంట్ నయీం, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు



# నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధం కావాలి

-కౌంటింగ్ హాల్ లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

-కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

-కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జూన్ 4న ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించా లని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.



కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటిసంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించా లని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకుని వస్తారని, ప్రతి 2 టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫీల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని , వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం సర్వీస్ ఓటర్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన పది మంది ఆపరేటర్లతో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఈ.టి.పి.బి.ఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపులకు మరమ్మతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండల కేంద్రమైన కాల్వ శ్రీరాం పూర్ గ్రామంలో చేతిపంపుల మరమ్మతులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో సుమారు 43 చేతిపంపులు ఉన్నాయని అందులో సుమారు ఇప్పటివరకు 40 చేతిపంపులకు మరమ్మతులు చేసినట్లు కార్యదర్శి ఆర్ శ్రీకాంత్, కారోబార్ గట్టయ్య లు తెలిపారు. వేసవి కాలము దృష్ట్యా గ్రామస్తుల అవసరాల రీత్యా ,దహర్తి తీర్చడం కోసం చేతిపంపులకు మరమ్మతులు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

– జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

**సూర్య -పెద్దపల్లి రూరల్**



రైతులకు నకిలీ పత్తి విత్తనాలు, ఎరువులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హెచ్చరించారు. పెద్దపల్లి మండలం లోని అప్పన్నపే విత్తనాలు ఎరువులు పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అలివేణి, ఎస్సై శివాని తో కలిసి డిఏఓ తనిఖీ చేశారు . ఈ సందర్భంగా డి ఏ ఓ మాట్లాడుతూ విత్తనాల డీలర్లు ఒక రైతుకు నాణ్యమైన విత్తనాన్నే విక్రయించాలని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే వాటికి రసీదులు ఇవ్వాలని అన్నారు. విత్తన నిల్వ రిజిస్టర్లను సరిగ్గా నిర్వహిం చాలని తెలిపారు, స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు . పత్తి విత్తనాలకు వ్యవసాయ శాఖ జారీ చేసిన వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. కొనుగోలు చేసిన దుకాణంలో అడిగి రసీదులు పొందాలని రైతులకు సూచించారు.

## మారు మ్రోగినా రామనామ స్మరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి గ్రామంలో హనుమాన్ దీక్షపరులు శ్రీ ఆంజనేయుని చిత్రపటంతో కన్నుల పండుగగా శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో హనుమాన్ దీక్షపరుల రామనామ స్మరణ మారుమ్రోగింది. హనుమాన్ దీక్ష పరులు, భక్తులు గ్రామ పురవీధుల్లో ఆంజనేయస్వామి చిత్రపటంతో భజనలు చేస్తూ,భక్తి గీతాలు ఆలపిస్తూ, రామనామ స్మరణ, ఆట పాటలు శోభాయ మానంగా మారాయి. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హారతులతో టెంకాయలు కొట్టి ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అయ్యారు.దీక్షాపరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్షపరులతోపాటు భక్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## స్వర్గీయ ఎన్టీఆర్102జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పట్టణంలోని, ప్రగతి నగర్ చౌర స్తా, అయ్యప్ప గుడి దగ్గర, స్వర్గీ య ఎన్టీఆర్ 102, జయంతి ఉత్స వం, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి, నివాళులు అర్పించారు. పెద్దపల్లి జిల్లా ఎన్టీఆర్ అభి మాన సంఘం, జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజు మాట్లాడుతూ, ఎన్టీఆ ర్ కలమాతల్లి ముద్దుబిడ్డ, నిరుపేదలకు, కూడు గుడ్డ, జనతా వస్త్రాలు, ఆడపిల్లలకు, తండ్రి ఆస్తి హక్కు, అనేక సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టి ప్రజల ఆమోదం పొందిన, గొప్ప నాయకుడు, స్వర్గీయ ఎన్టీ రామారావు కు భారతరత్న బిరుదు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అక్క పాకతిరుపతి, బలసాని సురేష్ గౌడ్, గొపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్, భూత గడ్డ సంపత్, మసూద్, ప్రదీప్, అశోక్, కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మంగళవారం తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి విత్తన ధ్రువీకరణ అధికారి మంథని పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యం శ్రీనాథ్ 7288894148, కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి యం కిషోర్ కుమార్ 7288879669, మంథని అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ పి. మల్లయ్య 9440461918 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని పేర్కొన్నారు

## వైభవంగా హనుమాన్ నగర సంకీర్తన

- మార్మోగిన జైశ్రీరామ్,జైహనుమాన్ నామస్మరణ

- పాల్గొన్న ఎస్ఐ శ్రీధర్

**సూర్య జూలపల్లి**



మండలంలోని పెద్దాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం దీక్షాపరులు స్వామివారికి చందనోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి అనంతరం హనుమాన్ దీక్షపరులు,భక్తులు నగర సంకీర్తన నిర్వహించి గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.నగర సంకీర్తనలో మార్మోగిన జై హనుమాన్,జై శ్రీరామ్ నామాలు,మాలదారులు భజనలు,స్వామివారి పాటలతో నృత్యాలు చేస్తూ శోభ యాత్ర కొనసాగగా గ్రామ మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ ఉత్సవ మూర్తిని దర్శించుకున్నారు.ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసికొల్లాసం కలుగుతుందని సనాతన ధర్మం, ఆధ్యాత్మిక పునాది ద్వారా యువత నైతిక విలువలను పెంపొందించుకుంటే చెడు వ్యసనాలను దరిచేరకుండా మనసు ప్రశాంతంగా ఉంటుందని సూచించారు. నగర సంకీర్తన పూర్తయిన అనంతరం దీక్షపరులకు పూజారి తీర్థప్రసాదాలు అందించింది ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో బొజ్జ సంపత్ మాలదారులకు భీక్షా(అన్న వితరణ) చేశారు. బిహనుమాన్ భక్తమండలి అధ్యక్షులు ఉయ్యాల వెంకటేశం,బొజ్జ శ్రీనివాస్,బుర్ర నర్సయ్య, ముడపల్లి బాలకృష్ణ,బుర్ర మహేష్, గుండు చంద్రమౌళి,జెల్ల కనకయ్య,సీపెల్లి గోపాలకృష్ణ,మద్దెల నరేష్,గుండు కరుణాకర్,ఒ డ్నాల శేఖర్,పెసరు కొమురయ్య,ఆయిల్ల స్వామి,కల్లెపల్లి రాజేశం,దొమ్మటి నారాయణ పాల్గొన్నారు.

# గ్రామాలు కన్నీరు పెడుతున్నాయి..!

**సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం...**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామాలు, పల్లెలు నేడు అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతున్నాయని, గ్రామ పాలన సమస్యల వలయంలో చిక్కుకుందని, నిధుల లేమితో గ్రామపంచాయతీలు ఉత్సవ విగ్రహాల్ల మారాయని, గ్రామల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసి చోద్యం చూస్తుండడంతో గ్రామాలు, పల్లెలు నేడు కన్నీరు పెడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదని, గతంలో గ్రామాలకు కేంద్రం ఇచ్చిన నిధులను సైతం రాష్ట్రం ఇతర అవసరాలకు మళ్లించి పంచాయతీ గల్లా పెట్టెను ఖాళీ చేసిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి ఉందని , నిధుల కొరతతో గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామపంచాయతీల్లో చేసిన పనులకు బిల్లు పోవడంతో గత సర్పంచులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, సర్పంచుల బాధలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రధానం గా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దౌర్భాగ్య స్థితిలోకొట్టుమి ట్టాడుతున్నాయన్నారు. ముఖ్యగా నిధుల కొరతతో పల్లె పాలన అస్తవ్యస్తంగా మారిందని, గ్రామాల్లో ని కాల్వల్లో మురుగు తీయాలన్నా, బ్లీచింగ్ జల్లాలన్న , చెత్త నిలువలు తొలగించాలన్న, ఫాగింగ్ చేయాలన్న గ్రామపంచాయతీ ఖాతాల్లో నిధులు లేవని, కొన్ని గ్రామాల్లో వీధి దీపాలు సైతం మరమత్తులు చేయించుకోలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. విద్యుత్ బకాయిలు, తాత్కాలిక ఉద్యోగులు, హరిత హర మొక్కల సంరక్షణ, ట్రాక్టర్ కిత్తిలు ప్రస్తుతం గ్రామపంచాయతీలకు గుదిబండల మారా యన్నారు. అనేక గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బందికి సకాలంలో వేతనాలు ఇవ్వడం లేదని, దీంతో చాలాచోట్ల విధులు సక్రమంగా జరగలేద న్నారు. తిధుల కొరతతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం పంచాయతీల్లో అత్యవసరమైన పనులు చేయడా నికి కూడా చెల్లి గవ్వ లేని పరిస్థితులు వచ్చాయని, దీంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు. కనీస మౌలిక వసతులకు కూడా పల్లెలు నోచుకోలేని పరిస్థితులు వచ్చాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేసిన పనులకు నేటికీ సర్పంచులకు బిల్లులు రాక అయోమయ పరిస్థితిలో ఉన్నారని, బిల్లుల కోసం తిరిగిన నేడు ఫలితం లేకుండా పోయిందన్నారు.



గ్రామాల అభివృద్ధికి కేంద్రం 14,15వ ఆర్థికసంఘం కింద విడుదలైన నిధులు, ఈజీఎస్ నిధులు ఏమయ్యాయని గత సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామపంచాయతీల, గత సర్పంచుల సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. బిల్లులు వస్తాయో రావో అనే నిరాశ నిస్పృహలో సర్పంచులంతా ఉన్నారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గ్రామాలకు, లోగడ పనిచేసిన సర్పంచుల బిల్లుల విషయంపై భరోసా కల్పించే ప్రయత్నం కూడా చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పల్లెలు గ్రామాల అభి వృద్ధిపై, సమస్యల పై నేటికీ దృష్టి సారించక పోవడంతో గ్రామాల పరిస్థితి దయనీ యంగా మారిందన్నారు. రేవంత్ ప్రభుత్వం గ్రా మాల సమస్యలను పరిష్కరించకుం డా, స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లో పెట్టి చేతులు దులు పుకుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పల్లెలు, గ్రామాల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే సర్పంచ్ల పెండింగ్ బిల్లులు అందించి ఆదుకో వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ధాన్యం కోతలు నిరసిస్తూ రైతుల నిరసన

**- వ్యవసాయ అధికారిని నిలదిసిన రైతులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తుకం వేసె సమయం లో రెండు కిలోలు ఎక్కువ జోకీ తరుగు పెరిట నష్టం చేస్తున్నరని మంగళవారం వ్యవసాయ అదికారులు రైతులతో సమావేశం నిర్వహించేదుకు వచ్చిన ఎఇఓ రవళిక ను నిలదీశారు. ఈకార్యక్రమంలో గ్రామ రైతులు గోదురు మురళి, సురుకంటి కమలాకర్ రెడ్డి మాదం భూమన్న, పత్తి గంగాధర్ ఎడిపెల్లి శ్రీనివాస్, అరిపిల్లి నర్సయ్య, ఓంకార లక్ష్మణ్, నల్ల గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ముద్ర కార్యాలయం ఎదుట ఆందోళన

**- నిర్వాహకుడి పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు**

**సూర్య, రాయికల్**



అమాయక ప్రజలను,చిరు వ్యాపారు లను నమ్మించి మోసం చేసి,డబ్బు లు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు పోలీసుల ఆదేశాలను బేఖాతలు చేస్తూ,సంస్థ వస్తువు లను అక్రమంగా తరలిస్తున్నారని ముద్ర బ్యాంకు బాధితులు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బాధితుల వివరాల ప్రకారం రాయికల్ పట్టణం కు చెందిన అయిత నిశాంత్ అనే వ్యక్తి ముద్ర బ్యాంకు కార్యాలయం ఏర్పాటు చేసి,స్థానిక పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలను,చిరు వ్యాపారులను నమ్మించి ఖాతాలు తెరిపించి, డిపాజిట్లు చేయించాడని,అట్టి డబ్బులు చెల్లించకుండా హుడాయించాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 50 లక్షల పైగా డబ్బులను దోచుకెళ్లారని ఆరోపించారు.ఇట్టి విషయమే గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా ముద్ర బ్యాంకు కార్యాలయాన్ని సీజ్ చేశారని,కానీ పోలీసుల ఆదేశాలను బేకాతలు చేస్తూ,అక్రమంగా సంబంధిత నిర్వాహకుడు ఎవరికి తెలియకుండా కార్యాలయం తాళాలు పగలగొట్టి సంస్థ యొక్క ఎలక్ట్రికల్ వస్తువులను,సామాగ్రిని, తరలిస్తున్నాడని తెలిపారు. సంబంధిత నిర్వాహకుడి పై తక్షణమే పోలీసులు విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గతంలో పత్రికల్లో సైతం వార్తా కథనాలు ప్రచురితమైన ఇప్పటికి బాధితులకు న్యాయం జరగకపోవడం శోచనీయం.

## పరిశుభ్రతపై అవగాహన సదస్సు

**సూర్య శంకరపట్నం**



మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామపం చాయతీ వద్ద అధికారులు మహిళల కు పరిశుభ్రతపై మహిళా గ్రామ సభ అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కిశోర బాలికలకు మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత విషయా లపై సరైన జాగ్రత్త సూచనలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏవో శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగా జమున, ఏఎన్ఎం స్వర్ణ, అంగన్వాడీ టిచర్ శారద, ఫీల్డ్ అసిస్టెంట్ స్వర్ణలత,ఆశ వార్కర్ స్వరూప,గ్రమస్తులు మహిళలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

**సూర్య మేడిపల్లి**

మండలంలోని మన్నెగూడెం గ్రామంలో మంగళ వారం గాలి వాన బీబత్సం సృష్టించిం ది.అకాల వర్షం కారణంగా మన్నెగూడెం గ్రామంలో పిడుగు పడగా మల్యాల రాజశేఖ గౌడ్ అనే వ్యక్తికి చెందిన గేదె మృతిచెందగా అదే సమయంలో గేదె ప్రక్కన ఉన్న తీపిరెడ్డి రాజారెడ్డి యొక్క దూడ మీద పిడుగు పడటంతో దూడ కాలు విరిగింది.మృతి చెందిన గేదె విలువ సుమారు 1లక్ష 80వేలు ఉంటుందని,వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి ఉత్సవాలను రాయికల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిజమాబాద్ పార్లమెంట్ కమిటీ అర్గనైజింగ్ సెక్రెటరీ సోమ నారాయణరెడ్డి మాట్లాడు తూ ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం స్థాపించి,ఆంద్రప్రదేశ్ నలుమూలల చైతన్య రథంపై తిరిగి అలుపెరుగని పోరాటం చేసి, రికార్డు స్థాయిలో 9 నెలల కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని,భారతదేశం లోనే తొలిసారి ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజల వద్దకు పరిపాలన చేరువవ్వాలని మండలాలను ఎర్పాటు చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోర గణేష్,అ నుపురం చిన్న లింబాద్రిగౌడ్,సురకంటి చిన్నరాజారెడ్డి,అబ్దుల్ సుకూరు,అబ్దు ల్ హాపీజు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన డిఈఓ

**సూర్య చిగురుమామిడి**



మండలంలోని బొమ్మ నపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, లాలయపల్లిలోని మండల ప్రాథమిక పాఠశాల, కొండాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, ఇప్పలపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా విద్యాధికారి సిహెచ్. జనార్ధన్ రావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో చేపట్టిన డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, బాల బాలికల మరుగుదొడ్ల నిర్మాణ మరమ్మత్తు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 2024- 25 విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాసరెడ్డి, సుందరగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి.పావని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు: సిఐ

**సూర్య సుల్తానాబాద్**

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సిఐ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సిఐ తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండిస్తారని అలాంటి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విధిగా కంపెనీ విత్తనాలను విక్రయించాలని ప్రతి విత్తన బస్తాకు విధిగా బిల్లును అందించాలని ఎట్టి పరిస్థితిలో బిల్లులు లేకుండా విక్రయించవద్దని, అలాగే తప్పకుండా కంపెనీ విత్తనాలను విక్రయించాలని తాము నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని తనిఖీలలో పట్టుపడితే షాప్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు దుకాణం యజమానిపై విక్రయించిన విత్తనాలపై కేసులు నమోదు అవుతాయని ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలను విక్రయించద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే క్రిమినల్ చర్యలు

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**-అధిక శబ్ధం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లు ధ్వంసం.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే వాహన దారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై కూడా క్రిమినల్ చర్య లు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పోలీసుల తనిఖీలలో అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు జిల్లా ఎస్పీ నేతృత్వంలో మంగళవారం రోడ్ రోలర్ తో సైలెన్సర్లను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమన్నారు.శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని, సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమైతే అలాంటి వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహణలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ ఫోన్ 8712656441, వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ ఫోన్ నెంబర్ 8712656440 లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్న ఆయన,నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 5 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 29 మే 2024



# దోస్తీ మీట్-2024 ఘనంగా ముగింపు వేడుకలు

- యువత దేశానికి మార్గ నిర్దేశకులు
- వేములవాడ డీఎస్పీ : నాగేంద్రచారి
- కబడ్డీ క్రీడ లో ప్రథమ స్థానం చెక్కపల్లి,ద్వితీయ స్థానం నూకలమర్రి
- వాలీబాల్ ప్రథమ స్థానం నూకల మర్రి,ద్వితీయ స్థానం మర్రిపల్లి గ్రామాలు





**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూకలమర్రి హై స్కూల్ లో ఈ నెల 23 వ తేదీన ప్రారంభమైన "దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్"క్రీడా పోటీలను ముఖ్య అతిధిగా హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించగా సోమవారం రాత్రి ముగిస్తున్నట్టు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా కబడ్డీ క్రీడా విభాగంలో ప్రథమ స్థానం చెక్కపల్లి,ద్వితీయ స్థానం నూకల మర్రి విజయం సాధించగా,వాలీబాల్ క్రీడా విభాగంలో ప్రథమ స్థానం నూకలమర్రి కాగా ద్వితీయ స్థానం మర్రిపల్లి గ్రామం గెలుపొందగా ఈ జట్ల కు వేములవాడ డి.ఎస్పీ .నాగేంద్రచారి చేతుల మీదుగా ట్రోఫీ లు ప్రదానం చేయటం జరిగింది.విజేతలైన జట్లు త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయని డిఎస్పీ తెలిపారు.అనంతరం డిఎస్పీ నాగేంద్రచారి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని,చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దనే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని, యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరూ గెలుపు- ఓటములను సమానంగా స్వీకరించాలని,అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటూ ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్సై మారుతి,కానిస్టేబుల్ రాజశేఖర్,శంకర్,విజయ్ సారధి,గ్రామ ప్రజలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ శోభాయాత్రలో ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో శ్రీ హనుమాన్ పెద్ద జయంతిని పునస్కరించుకొని హనుమాన్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో శ్రీనగరేశ్వర స్వామి వారి దేవాలయం నుండి నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభా యాత్ర లో ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు సంఘ స్వామి యాదవ్,చిలుక రమేష్,కనికరపు రాకేష్,నామాల లక్ష్మీరాజు, పుల్కం రాజు,దాడి మల్లేశం, హనుమాన్ భక్తులు, తదితరులు ఉన్నారు.

## రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల సహకారం అర్బన్ బ్యాంక్ ఎన్నికల నామినేషన్ల పర్వం రెండవ రోజు సాగింది.రెండో రోజు 34 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల నామినేషన్ల పర్వం రెండవ రోజు సాఫీగా సాగింది.రెండవ రోజు 34 మంది 12 డివిజన్లో నామినేషన్లు దాఖలు చేశారు.డివిజన్ ల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.ఒకటో డివిజన్లో ఇద్దరు,రెండో డివిజన్లో ముగ్గురు,మూడో డివిజన్లో ముగ్గురు,నాలుగవ డివిజన్లో రెండు,ఐదవ డివిజన్లో మూడు,ఆరవ డివిజన్లో రెండు,ఏడవ డివిజన్లో4,8వ డివిజన్లో మూడు,9వ డివిజన్లో రెండు,పదవ డివిజన్లో 6,11వ డివిజన్లో రెండు,12వ డివిజన్లో రెండు,మొత్తం 34 నామినేషన్లు దాఖలయ్యాయి.ఈ ఎన్నికలను కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా డివిజన్లో బలమైన డైరెక్టర్లను నిలిపేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు.సోమవారం రోజున 23 మంది నామినేషన్ దాఖలు చేయగా మంగళవారం 34 మంది దాఖలు చేయడంతో ఇప్పటివరకు 12 డివిజన్లకు గాను 57 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

## ఎల్లమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కటక మృత్యుంజయం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్ధోగం ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. అందులో భాగంగా పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా కటకం మృత్యుంజయం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

-మండల వ్యవసాయ అధికారి దుర్గరాజ్

**సూర్య రుద్రంగి**



ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అం దించాలని మండల వ్యవసాయ అధికారి దుర్గరాజ్ అన్నారు. మంగళవారం రుద్రంగి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపులలో అన్ని రికార్డులను, విక్రయ రసీదులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు తప్పనిసరిగా నియమ నిబంధనలప్రకారం విత్తనాలు, ఎరువులు అమ్మాలని, అమ్మిన బిల్లులు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు. ఫర్టిలైజర్ షాపులలో రిజిష్టర్, స్టాక్ బోర్డుతప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. సోర్సు సర్టిఫికేట్, బిల్లులు లేని విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్,ఫర్టిలైజర్షాపు యజమానులు ఉన్నారు.

## జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్పోర్ట్స్ కరాటే డివో అసోసియేషన్ అధ్యక్షులుగా చొప్పదండి ప్రకాష్, ఉపాధ్యక్షులు రామానుజమ్మ, జనరల్ సెక్రెటరీగా ఎండి సమీనా,కో శాధికారిగా నాగుల కనకయ్య, సహాయ కార్యదర్శిగా మామిడాల సమ్మయ్య ను ఎన్నుకున్నారు.త్వరలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని జనరల్ సెక్రెటరీ ఎండి సమీనా ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్వర్యంలో ఆది శ్రీనివాస్ కు సన్మానం

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనస భ్యులు, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ విదేశీ పర్యటనలో భాగంగా దుబాయి లోని పలు కార్యక్రమాల్లో పాల్గొని స్వదేశానికి తిరిగి వచ్చిన నేపథ్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షులు బింగి శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు వారాల దేవయ్య,ఉపాధ్యక్షులు కోయినేని బాల్యయ్య,తదితర కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య, వేములవాడ**



కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు మంగళవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయ కులతో, కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. ఇటీవల జరిగిన పార్లమెం ట్ ఎన్నికల్లో తన విజయం కోసం కష్ట పడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ శ్రీనివాస్ వెలిచాల రాజేందర్ రావు ను ఘనంగా సత్కరించారు.

## విత్తన కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

- నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి
- వ్యవసాయ విస్తరణ అధికారి : అనూష

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి, నాగయ్యపల్లి గ్రామ రైతులు వానాకాల విత్తనం కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై మర్రిపల్లి, నాగయ్య పల్లి గ్రామపంచాయతీల వద్ద రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి అనూష అధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,లూజ్ విత్తనాలు కొనుగోలు చేయకూడదని రైతులకు సూచించడం జరిగింది.అలాగే విత్తన పంట కాలం పూర్తి అయ్యేవరకు విత్తనాలు కొనుగోలు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు.అనంతరం ఆయిల్ ఫాం పంట సాగు పై, ఆయిల్ ఫాం పంట సాగు చేయుటకు ప్రభుత్వం అందించే రాయితీల గురించి కూడా రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగాయ్యపల్లి మాజీ సర్పంచ్ తంపుల సుమన్, రైతులు జాగిరు సురేష్,లక్కం తిరుపతి, తోట్ల మహేష్, మనుపటి నర్సయ్య,తిరుపతి, పర్శరములు,పండుగు రాజయ్య,జంగం చంద్రమౌళి, చెట్టిపల్లి నరేశ్,గొడుగు దేవయ్య,సుంక మల్లేశం,గోపు మల్లేశం, తదితర రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అర్బన్ బ్యాంకు నామినేషన్ల ప్రక్రియ

- రెండవ రోజు దాఖలైన 33 నామినేషన్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ రెండో రోజు కొనసాగింది. బ్యాంకు డైరెక్టర్లుగా పోటీ చేసేందుకు రెండవ రోజు 33 మంది తమ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లకు బుధవారం చివరి రోజు కావడంతో ఆరోజు మరింత భారీగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉంది. ఏ ఏ డివిజన్లో ఎవరు నామినేషన్ దాఖలు చేస్తున్నారని విషయమై ఆశవాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తక్కువ మంది అభ్యర్థులు ఉన్నచోట నామినేషన్లు దాఖలు చేస్తే ఏకగ్రీవం చేసేందుకు భేరసారాలు కొనసాగుతాయని పలువురు ఆశిస్తున్నారు. నామినేషన్ వేసి ఉంచితే విత్ డ్రా రోజు ఎవరైనా తమరిని సంప్రదించి బేర సారాలు కొనసాగిస్తారన్న ఆశతో కూడా పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.

# 31వ తేదీ నాటికి కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- జూన్ 3న ట్రయిల్ కౌంటింగ్ నిర్వహణ -జూన్ 4 న ఉదయం 8 కు పోస్టల్ బ్యాలెట్ లతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం**

**- 4 అసెంబ్లి సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్లలో తల 14 టేబుల్స్ ఏర్పాటు**

**- రామగిరి కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**

**- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మే 31 నాటికి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్, ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. మే 31 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కేంద్రాన్ని సన్నద్ధం చేయాలని, కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, జూన్ 3న ట్రయల్ కౌంటింగ్ నిర్వహించాలని అన్నారు. రామగిరి జేఎన్టియూ మంథని కళాశాలలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న రామగుండం, పెద్దపల్లి ధర్మపురి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్ళను పరిశీలించిన కలెక్టర్ ప్రతి హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రామగిరి జేఎన్టీయూ కళాశాలలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని, దీనికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేసి, స్ట్రాంగ్ రూమ్ సీజ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మురుగు నీరు...!

**- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు - రోగులకు తప్పని తిప్పలు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ముందు మరుగునీరు తీష్ట వేసింది. డ్రైనేజీ కాలువలు సరిగా నిర్మించక పోవడంతో రోజుల తరబడి నిల్వ ఉంటు రోగులకు వాహనదారులు ఇబ్బందులు పెడుతోంది.నెలలు గడుస్తున్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు వాపోతు న్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతినిత్యం వృద్ధులు మహిళలు చిన్నారులు వస్తూ పోతూ ఉంటారు. మురుగునీరు తిష్ట వేయడంతో మురుగు నీటిలో నుంచే వెళ్లడం జరుగుతుందని ఇప్పటికైనా మురుగు నీటి పై దృష్టి సారించి రోడ్డుపైకి రాకుండా డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.



## నిషేదిత బీటీ-3 పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు

**-ఇద్దరు అరెస్ట్, 5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**

రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులు, నిషేధిత బీటీ-3 (హెచ్‌టీకాటన్) పత్తి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ లో ఉల్లిగడ్డ బస్తాలు వేసుకొని వాటి క్రింద సుమారు రూ.16,50,000 విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత బీటీ-3 విత్తనాలను రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.కల్తీ, నకిలీ విత్తనాల రవాణాను పూర్తిగా రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు, ఆదేశాలకు అనుగుణంగా రైతులను నట్టేట ముంచుతున్న నకీల విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకువచ్చేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ సీపీ టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని



చేయడం జరుగుతుందని వివరించారు. కర్ణాటక రాష్ట్రం నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర మీదుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న తన సిబ్బందితో కలిసి బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 5.5 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు బయటపడినట్లు తెలిపారు. అనంతరం వారిని విచారించగా సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్ అనే వ్యక్తులు గుంటూరుకు చెందిన సుబ్బారావు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకునేందుకు తీసుక వెళ్తున్నట్లు తమ విచారణలో వెలుడైనట్లు చెప్పారు. పట్టుబడ్డ ఇద్దరిపై అండర్ సెక్షన్ 420 రీడ్ విత్ 34, ఐపీసీ సెక్షన్-19 ఆఫ్ సీడ్స్ చట్టం, సెక్షన్ 15(1) పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని సీపీ వివరించారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను, నకిలీ పత్తి గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించిన ఐచ్చర్ వ్యాన్ ను, నకిలీ బీటీ పత్తి విత్తనాలను స్వాధీనపరచుకొని తదుపరి విచారణ నిమిత్తం చెన్నూరు పోలీసులకు అప్పచెప్పడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాలను అక్రమ రవాణా చేస్తున్న వారిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ అధికారులకు, సిబ్బందికి సీపీ రివార్డ్ లు అందజేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, కమిషనరేట్ అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి.రాజు, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, వ్యవసాయ శాఖ అధికారి గ్లాడ్సన్ పాల్గొన్నారు.

## జీలుగ విత్తనాల కోసం రైతుల పడిగాపులు...

**- ఎండలోనే నిరీక్షణ..**

**- బ్యాగ్ లు అందక వెనుదిరిగిన రైతులు**

**సూర్య మెట్‌పల్లి:-**

వానకాలం సమీపి స్తున్న తరుణంలో విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాయాల్సి వస్తున్నది. వరి పంటలు వేసే ముందు భూసారం పెంపు కోసం పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాలు ఎంతో అవసరం ఉంటుంది. కానీ, ఇవి కావాలంటే రైతులు వేకువజామున నుండే కార్యాలయం ఎదుట గంటల తరబడి నిరీక్షించాల్సిన పరి స్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయానికి జీలుగ విత్తనాలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న రైతులు వాటి కోసం కోసం గోదాం ల ఎదుట బారులు తీరారు. వచ్చిన వెయ్యి సంచులు గంటల వ్యవధిలో అయిపోవడంతో చుట్టు పక్కన గ్రామాల నుంచి వచ్చిన రైతులు విత్తనాలు దొరకక నిరాశతో వెనుదిరిగారు. అయితే జీలుగ విత్తనాల కోసం వచ్చిన రైతులు ఎర్రటి ఎండలో పడిగాపులు కాయాల్సి వచ్చిందని ఎండలు విపరీతంగా ఉండడంతో రైతుల కు ఎండ దెబ్బ తగిలే అవకాశం ఉందని సంబంధిత అధికారులు విత్తనాల కోసం వచ్చే రైతుల కోసం కనీస ఏర్పాట్లు చేయకపోవడం సరైనది కాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





## ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలి

**- కౌంటింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచన**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

లోకసభ ఎన్నికల లెక్కింపు సజావుగా, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు లెక్కించాలనీ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం రోజున IDOC సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ ఎన్నికలను ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది సమయానికి హాజరు కావాలని అన్నారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సమయ స్ఫూర్తి తో విధులు నిర్వహించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు కు కేటాయించబడిన సిబ్బంది చివరి వరకు వారు ఎలాంటి లెక్కింపు చేపట్టాలో చివరి ర్యాండమైజేశన్ తరువాత తెలుస్తుందని తెలిపారు. కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వి.వి. ప్యాట్ ల లెక్కింపులు కేటాయించవచ్చని తెలిపారు. లెక్కింపు సమయంలో జాగ్రత్తగా ఎలాంటి తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్ర మాలను ఉదయం నుండి మాస్టర్ శిక్షకులు పడాల తిరుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు పి.మధుసూదన్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## చల్లంగా చూడు ఎల్లమ్మ తల్లి....

**- మొక్కులు చెల్లించుకున్న మాజి మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని ఉత్సవాలు కన్నుల పండువగ జరుగుతు న్నాయి.మంగళవారం రోజున ఎల్లమ్మ బోనాలు నెత్తిన పెట్టుకొని



డబ్బు చప్పుల మధ్య బైండ్ల వారి ఆటపాటలతో ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. అనం తరం పట్నాలు గావు పట్టుట కార్యక్రమాలు నిర్వహించారు.రేణుక ఎల్లమ్మ తల్లిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ దర్శించ ుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. మీరు వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ రావు,జిల్లా బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సాంకేత్ రావు మండల పార్టీ అధ్యక్షుడు వెంకట స్వామి గౌడ్ వెంకట్ యాదవ్ కొమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి గాంధ్యడపురాజు లింగం యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులను శిక్షించాలి...

## - పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్

**సూర్య, కోరుట్ల టౌన్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణం అయిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమని, గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేసిన కోరుట్ల మాజీ



ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను నాయకుల బలవంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్ ట్విట్టర్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్లు ఆనాడు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంతం రాజం పెరుమాండ్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ ఏలేటి మహిపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండిఅన్వర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ పసుల కృష్ణ ప్రసాద్,తుపాకుల బాజన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి రజి ,ఏఆర్ అక్బర్,సోగ్రాభి,చిట్యాల లక్ష్మీనారాయణ, బలిజ శివ,ఐండ్ల గణేష్,వోలపు రాజేష్, గడేల అశోక్, దండిక కిషోర్,చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### - జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ

**సూర్య జగిత్యాల**



గ్రామీణ ప్రాంత కిషోర బాలికలు రుతు చక్ర వ్యక్తిగత పరి శుభ్రత పాటించాలని లేనిచో వ్యక్తిగత ఆరోగ్యం సమ స్యలు వస్తాయని జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విభాగం అయినా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ రుతు చక్ర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మల్లేశం అకాడమీలో కోషోర బాలికలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సానిటరీ ప్యాడ్స్ శుభ్రత అనే ముఖ్య అంశం అని చెప్పారు. తల్లులు వారి అమ్మాయిలకు రుతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన పద్ధతులు అవగాహన కల్పించారు. అలాగే అమ్మాయి ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్మొహమాటంగా వారి అక్కలతో లేదా తల్లులతో చెప్పుకోవాలని సూచించారు, రోగనిరోధక శక్తి పెంపొందించేలా రక్తహీనతను తగ్గించే పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. సమయంలో సరైన పరిశుభ్రత పాటించకుంటే గర్భాషయ సమస్యలు, క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ హరిణి వ్యక్తిగత పరిశుభ్రత మీద అలాగే ఋతుస్రావం జరిగినప్పుడు మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ అశ్విని, స్టాఫ్ గౌతమి, హేమశ్రీ ,నరేష్ ,సీనియర్ సిటిజన్స్, వికలాంగుల శాఖ ఎఫ్ ఆర్ వో కొండయ్య , మల్లేశం ఇన్స్టిట్యూట్ అధికారి రమా, మల్లేశం ఇన్స్టిట్యూట్ స్టాఫ్, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

**సూర్య -కోరుట్ల**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామా రావు భారతరత్నను ప్రభుత్వం ప్రకటించాలని కోరుట్ల నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానుగ ప్రవీణ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందన్నారు. తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం అవగాహన వచ్చింది అంటే దానికి కారణం ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా దేశ రాజకీయాలలో చక్రం చెప్పిన ఘనత ఎన్టీఆర్ది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజోలి రాజు ,రాజేష్, ఎనుగందుల శ్రీనివాస్, ఎం డి రఫీ, కటకం మహదేవ్, పాతర్ల విజయ్ కుమార్ ,బద్ద మోహన్ ,బాలి మారుతి ,అంజయ్య ,సంజీవ్, చిలువేరి మహేశ్వరి ,విజయ, శాంతారాణి, వాణి ,దివ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీ పదోన్నతులు చేపట్టాలి

### - టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్

**సూర్య జగిత్యాల**




తెలంగాణ రాష్ట్రము లో గతంలో కోర్టు కేసుల కారణంగా నిలిచి పోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను పాఠశాలల పునః ప్రారంభం కంటే ముందుగానే చేపట్టాలని, అది కూడా ప్రభుత్వం ఆన్లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ లో నిర్వహించాలి అని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జగిత్యాలలో జరిగిన జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆన్లైన్ బదిలీలు,పదోన్నతులు నిర్ణయం అనేది గత ప్రభుత్వం తీసుకున్న అనేక అసంబద్ధమైన నిర్ణయలలో ఒకటి అని అది వాస్తవ రూపం లోకి వచ్చే సరి కి విఫలమైందన్నారు. చాలా మంది సీనియర్ ఉపాద్యాయులు కంప్యూటర్ పరిజ్ఞానం లేని కారణం గా పదోన్నతులు,బదిలీల్లో చాలా ఇబ్బందులకు గురి అయి నేడు మనోవేదన తో ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారన్నారు. ప్రజా పాలన లో గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత తో ఆఫ్ లైన్ బదిలీలు పదోన్నతులు నిర్వహణ చేసిన విధం గా చెయ్యాలని, టెట్ అర్హత తో నిమిత్తం లేకుండా స్కూల్ అసిస్టెంట్ స్థాయి పదోన్నతులు నిర్వహించాలని కోరారు. పాఠశాల లలో స్కావెంజర్లను వెంటనే నియమించాలని, అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు పర్యవేక్షణ చేస్తున్న ప్రధానోపాధ్యాయులకు గతంలో వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజనం విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానందరావు, రాష్ట్ర కన్వీనర్ భీమ పవన్ కుమార్, వివిధ మండల బాధ్యులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

**సూర్య మేడిపల్లి**

మేడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజు విత్తన అమ్మకం దారుల దుకాణాల లో ఎం ఏ ఒ చంద్ర దీపక్ ఆకస్మిక తనిఖీ లు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండెడ్ కంపెనీల పేరుతో నాసిరకం విత్తనాలు అమ్ముతే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చ రించారు. విత్తనాలు కొనే రైతులు తప్పనిసరి రసీదు ను తీసుకోవాలని,రసీదు తో పాటు విత్తన ఖాలి బ్యాగ్ ను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్ర దీపక్ తో పాటు ఏ ఈ ఓ వంశి,ఎస్సై శ్యామ్ రాజ్ లు తనిఖీ లలో పాల్గొన్నారు.



## మానేరు పరివాహ ప్రాంతాన్ని కాపాడుకుందాం

### - బిజెపి నాయకులు సురేష్ రెడ్డి

**సూర్య - సుల్తానాబాద్**



మానేరు పరివాహక ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఇసుక రీచ్ ల పేరుతో మానేరు విధ్వంసాన్ని అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా పై పోరాటం చేసి వాటిని నిలిపివేయాలని చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు వేసి విజయం సాధించడం పట్ల సుల్తానాబాద్ మండల ంలోని మానేరు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు మంగళవారం సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపెల్లి నియోజకవర్గం సహజ వనరుల సంపదతో కూడుకున్నదని, ఇలాంటి సహజ వనరులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం రాష్ట్రంలో లేదని ఈ సహజవనరులను భవిష్యత్ తరాల వారి కోసం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మానేరు వాగులో ఇసుక రీచ్ ల పేరుతో గత పాలకులు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తూ వందల కొద్దీ లారీలలో అక్రమంగా రవాణా చేస్తూ కోట్లాది రూపాయలను అక్రమంగా ఆర్జించారని అన్నారు, జీవనోపాధి కోసం మానేరు పరివాహ ప్రాంత గ్రామాల యువత ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తే అధికారులు ట్రాక్టర్లు పట్టుకొని 5 వేల రూపాయల జరిమానా అంటూ ట్రాక్టర్లు సీజేస్తామంటూ బెదిరించారని కానీ వారి కళ్ళముందే నిత్యం వందలాది లారీలు వెళ్తుంటే వాటిని వదిలేసారని దగ్గరుండి పంపించాలని అన్నారు. ఇసుక రీచ్ పేరుతో జరిగిన మానేరు విధ్వంసం పెద్ద ఎత్తున ఇసుక తరలింపుతో భవిష్యత్తులో ఈ ప్రాంతంలో తాగు సాగునీటి కొరత తలెత్తబోతుందని వాటిని నివారించేందుకు రైతుల ప్రయోజనం కోసం తాను ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పోరాడి రైతులకు అనుకూలంగా న్యాయాన్ని తీసుకువచ్చానని అన్నారు, భవిష్యత్తులో కూడా మానేరు వాగులు రక్షించుకోవడానికి అందరూ తనకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజి జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, సత్యనారాయణ రెడ్డి, వేల్పుల రాజన్న పటేల్, కూకట్ల నాగరాజు, ఇగురం రామస్వామి, వడ్లకొండ మహేష్, సంతోష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## సెమ్స్ ఓలంపియాడ్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణీ విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారత రత్న, మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం గారి ఆశయ సాధన మేరకు విద్యార్థులలో ఉన్న టాలెంట్ ను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించడమే లక్ష్యం గా గత నాలుగు సంవత్సరాలనుండి జాతీయ స్థాయి లో హైదరాబాద్ కు చెందిన లిసెమ్స్ ఒలింపియాడ్లి సంస్థ ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందించడం జరుగుతుంది.. అదే విధంగా గత విద్యా సంవత్సరం(2023-24) జనవరి లో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షలలో రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించడం అభినందనీయం అని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన పులి.రేవర్షిణి, రెండవ ర్యాంకు సాధించిన కొలిపాక.కృష్ణ మనోహర్, మూడవ ర్యాంకు సాధించిన ఆకుల.రీతిక, ఎనిమిదవ ర్యాంకు సాధించిన మిట్ట.సాయి వర్షిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ పోచమ్మ దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కోరిన కోర్కెలు తీర్చే దేవతగా నిత్యం పూజలు అందుకుంటున్న సిరిసిల్ల శ్రీ పోచమ్మ దేవాలయం 14వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.మంగళవారం రోజున శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 14వ వార్షికోత్సవ వేడుకలు నేటి ఉదయం నుంచి ఘనంగా జరిగాయి.అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనార్థం కొలువు దిగిరారు. మరోవైపు వార్షికోత్సవ సందర్భంగా సుమారు 300 మంది మహిళలచే పోచమ్మ దేవతకు కుంకుమ పూజలు, సహస్ర పారాయణం నిర్వహించారు. అనం తరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇట్టి వేడుకలకు మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,మాజీ చైర్మన్ కోడం శ్రీనివాస్,కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# శాబ్ధి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఇక్కడికి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి ఆయన మాట్లాడారు. జూన్ 1, జూన్ 2, జూన్ 3 తేదీల్లో మూడు రోజులపాటు దశాబ్ది ముగింపు వేడుకలను జరుపుకునేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జూన్ ఒకటవ తేదీన అమరవీరుల స్థూపం వద్ద అమర జ్యోతి, సాయంత్రం 7 గంటలకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన అమరులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 2న పలు దవాఖానాల్లో, అనాథ శరణాలయాల్లో పండ్లు స్వీట్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం, జూన్ 3న రాష్ట్ర జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మరియు జాతీయ జెండాను ఎగర వేయడంతో పాటు, ఆయా జిల్లాల్లోని దవాఖానల్లో అనాథాశరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. స్వరాష్ట్రంలో తొట్టతొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజల సహకారంతో దశాబ్దకాలం పాటు ప్రగతిని సాధించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీప్రభుత్వానిదేనని కొప్పుల ఈశ్వర్ చెప్పుకొచ్చారు. ఈ చారిత్రక సందర్భంలో దశాబ్ది ముగింపు వేడులను ఘనంగా నిర్వహించాలని మరో మారు ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామానికీ చెందిన పలువురి మృతుల కుటుంబ సభ్యులను మంగళ వారం వేములవాడ నియోజక వర్గ భారాస ఇన్చార్జి చెలిమేడ లక్ష్మి నరసింహ రావు పరామర్శించారు. సంజన, గడ్డం గంగు, మ్యాదరి బాబు లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ జలంధర్, మాజీ ఎంపీటీసీ మామిడి పెల్లి రవి,సాయాన్న, నర్సయ్య, దశగౌడ్, ముజీబ్, కిషోర్, వంగ రవీందర్, కిరణ్, లింబాద్రి తదితరులు ఉన్నారు.

## జువ్వాడిని ఓడించేందుకు కుట్రపన్నారు

**సూర్య ఇబ్రహీంపట్నం**



బి ఆర్ ఎస్ నాయకులు చేసిన కుట్ర వల్లే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నరసింహారావు ఓటమి చెందారని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జువ్వాడి నరసింగరావు గెలిస్తే కబ్జాకు గురైన ఖాదీ బోర్డు భూములు, వారు చేసిన అవినీతి పనులు బయటపడతాయని అందుకే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ చేత ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## నేటి నుంచి కొండగట్టులో అర్జిత సేవలు రద్దు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 29 నుంచి 1 వరకు అర్జిత సేవలు రద్దు చేస్తున్నట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు మూడు రోజులపాటు ఆలయంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం తో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు దీక్షాపరులు అధిక సంఖ్యలో తరలి రానున్నందున సేవలు అర్జిత రద్దు చేశారు అనంతరం 2తారీఖు నుంచి తిరిగి యధావిధిగా సేవలు కొనసాగుతాయని తెలిపారు.



## ఎరువుల దుకాణాలలో పోలీసుల తనిఖీలు

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలోని రికార్డులను పరిశీలించి, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారా అనే కోణంలో నిల్వ ఉన్న ఎరువులను తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత దుకాణాల లైసెన్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జగిత్యాల రూరల్ సిఐ అరిఫ్ అలీ ఖాన్,రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే క్రిమినల్ చర్యలు

### -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**-అధిక శబ్ధం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లు ధ్వంసం.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడితే వాహన దారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ పై కూడా క్రిమినల్ చర్య లు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పోలీసుల తనిఖీలలో అధిక శబ్ధం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు జిల్లా ఎస్పీ నేతృత్వంలో మంగళవారం రోడ్ రోలర్ తో సైలెన్సర్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని, సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమైతే అలాంటి వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహణలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ ఫోన్ 8712656441, వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ ఫోన్ నెంబర్ 8712656440 లకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్న ఆయన,నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 5 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థలం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట ఎస్సీ కాలనీలో ఏడవ వార్డులో మంచినీటి బావి చుట్టుపక్కల ఉన్న స్థలాన్ని శనిగరపు ప్రభాకర్ ఆక్రమించడం జరిగిందని , కావున ఇల్లందకుంట స్పెషల్ ఆఫీసర్ తక్షణమే, స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఇల్లందకుంట గ్రామ సభలో మంగళవారం స్పెషల్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి ప్రశాంత్ , శనిగరపు మధు గంగారం , మహేష్, కొత్తూరు రవీందర్, చాతల హరీష్, మారపల్లి వంశీ, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాములోరికి రెండు లక్షల విరాళం అందజేత

**సూర్య ఇల్లందకుంట**

అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారికి దేవస్థానం అభివృద్ధికి శ్రీరామనవమి కళ్యాణము రోజున రెండు లక్షల రూపాయల విరాళమును ప్రకటించిన వెలిచాల రాజేందర్ రావు మంగళవారం ఆ రెండు లక్షల రూపాయలను దేవస్థానంనకు అందించారు.

## చిన్నోడిని దగ్గరకు తీసుకొని ఆశీస్సులందించిన ఎమ్మెల్యే ఆది

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించుకోవడానికి విచ్చేసిన పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరేళ్ల ప్రశాంత్ తనయుడు నేరేళ్ల అనంతసాయి అనే బుడతడిని ఆత్మీయంగా దగ్గరికి తీసుకొని ఆయన ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లితండ్రులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు

### – ఫర్టిలైజర్స్,విత్తన డీలర్ల సమావేశంలో ఏవో రంజిత్ రెడ్డి, ఎస్సై బండి రాజేష్

**సూర్య చిగురుమామిడి**

మండల పరిధిలోని 17 గ్రామాల్లో ఉన్న విత్తన డీలర్ల, ఫర్టిలైజర్స్ షాప్ ల యజమానులకు మండల వ్యవసాయ అధికారి కె.రం జిత్ రెడ్డి, ఎస్సై బండి రాజేష్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై బండి రాజేష్ పాల్గొని విత్తన డీలర్లకు పలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పని సరిగా బిల్(రసీదు) ఇవ్వాలని,గడువు ముగిసిన విత్తనాలు,తగిన గుర్తింపు లేని నకిలీ విత్తనాలు,లూజు విత్తనాలు అమ్మకూడదని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.

## ఆకట్టుకున్న హనుమాన్ స్వాముల సంకీర్తణ

**సూర్య హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో మంగళవారం హనుమాన్ మాలధారణ స్వాములు చేపట్టిన గ్రామ సంకీర్తణ భక్తులను ఆకట్టుకుంది. ఉదయం హనుమాన్ మాలధారణ భక్తులు హనుమాన్ దేవాలయం నుంచి గ్రామ పుర వీధుల గుండా రథంలో ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు రాజ్, సంపత్, మహిపాల్, సందీప్, స్వామి, శ్రీధర్, అంజి, వీరాజనేయ, బద్రి, రవి, రమేష్, అర్జున్, స్వామి, రమేష్, రిత్విక్, దినేష్, భక్తులు పాల్గొన్నారు.